శ్రీ మారికాపురి వర్ణన

SL NO 852

శ్రీశారదాంబాయైనమః

శ్రీమారికాపురివర్ణన

(నక్షత్రమాల.)

by

S V. SESHAYYA,

Head Clerk, Taluk Board Office

Markapur.

Chendramowieswara Press,

Kurnool.

1915.

శ్రీ శారదాంబాయైనమః.

శ్రీమారికా రివర్ణన.

నక్షత్రమాల.

ఉ॥ శ్రీకరుణాకటాక్షయని చిత్తమునందుననిండుభక్తితో
ప్రాకటలీలగొల్వనిజ భక్తుడగాదనిరొంచినాడవో
నీకృపరానిచోపరమ నీచుడనై పొరలాడుచుండెదో
శ్రీకరమారికాపురిని వెల్వడియుండిన చెన్నకేశవా.

చం॥ అలయకనీపయిన్మనము నాటెనెంతటియోగలోగనా
నిలచినజాడబోవిడిత్రో నేటి వత్తువన్నిటునాదరించెదా
వలపమరొక్కదైవమును ధారుణినేనివిటమారికాపురీ
వెలయుచునుండధీరుడగ భీరుడ శ్రీశుడచెన్నకేశవా. 2

ఉ॥ మానసమందు భక్తియును మ్రాతము లేక యొపైకిమాత్రమే
తోనిజభక్తులట్లు విభు ధూళనుతి జేసినయంతమాత్రమే
కానుకయాశతోడ వడి గల్ వరమిత్తువుగాని సుంతస
న్మానముజేయబూనవు ప్రమాణముగానిజభక్తులెల్లరన్. 3

చ॥ వెలయగ మారికాపురిని వేశముగామది నెంచినిల్చిన
ద్విలశితమైనఖ్యాతినతి వేగమెగాంచితి వెట్టులోకటా
గొలచినవారి నెల్లమది గొల్లునమూర్ఖ్ చిసిన్నయింతగా
దలచినవారి యోగ్యతకు ధారుణిమెచ్చెద చెన్నకేశవా. 4

గీ॥ అమ్మగార్లైననీతోడ ననగర్లైగి
గొలుచువారల బ్రోచుట గొప్పయనుచు
జెప్పిననునీకువచ్చును జెప్పుకూడ
నింతకాఠిన్యమూనుట వింతసుమ్ము. 5

3

చం॥ సతతమునీకు నమ్ముడయి సాధుతనంబున గొల్చువారలన్
హితముగ బ్రోవన్యాయమగు నీతియు లేదసినమ్మి యిట్టుల
న్నతికతినంబుగా బలికి నాడను గాని కఠోక్తి గాదు నా
గతిగ్రహియించి కావుమని గట్టిగ నేనుటయే రమాపతీ. 6

చం॥ ఇట్టులం బల్కినాడనని యీసునహించక మాట్లు నెనచో
గట్టిగ నొట్టుపెట్టెదని గర్వశిరోమణియైనతల్లితో
నెట్టులనైన నీపయిని నేరము జెప్పెద చిత్తగింపుమా
గుట్టుగ రమ్ము నాకుగల గోర్కులనిమ్ము స్థిరమ్ము నిమ్మహిన్. 7

ఉ॥ చెప్పెదనాలకింపుము విచిత్రమటంచు దలంపబోకు నే
నిప్పుడు మారికాపురిని యించుక వర్ణన జేయువాడమా
తొప్పులకుప్పనాయెడల నుగ్రతనాజనియెంచబోకు యే
తప్పులు నేను బల్కినెడ దద్దయుదిద్దుడుదిష్టపట్టులన్. 8

4

సీ॥ దినప్రభాతమునత ద్దినమెందుదొరకునా
యనిచింత జేయు బ్రాహ్మణచయంబు
మొగమెఱుఁగని వారి ముద్దుగాబిల్చుచు
దలగొట్టువెశ్యబృందంబుగల్గి
ఉపకారమొనరించు టుచితంబనుచుజెప్ప
సుమతులఁదూషించు శూరవరులు
తనయాలిగన్న దద్దయునెంత హింసించి
వెలయాలినాసించు విటులతండ్రు
తే. గీ. అన్నృతవాదులుగుర్వాగ్గు లధికవిధుల
బొరయుచుండెడిసీ మహాపురినిమిగుల
ధైర్యమూనుచునుంటివితగుసునను చు
నిన్నుకొనియాడదరమే శ్రీచెన్నరాయ.

5

సీ॥ దేశంబులన్నిటఁ దేజంబుగాంచిన
వ్యక్తినిమెలగెడి విబుధుడైన
వర్తనంబునమంచి వాడనినాలైడ
వన్నె కెక్కినమాన వంతుడైన
ఇహలోకసంసార మెడబాసివనిలోన
జపియించిబ్రతికెకు సాధువైన
సర్వంబుసృష్టించి సర్వంబుతానాను
వర్తిల్లుచుండెడా బమ్మయైన
తే. గీ. పరమభాగవతుండైన భక్తుడైన
యెట్టివాడైననిటవసి యుందిరేని
మున్నుగాంచినబిరుదుల మన్నుగలపి
గాంచువారలు చెడునామ కర్ణమప్పె.

6

సీ. కలనైన నసత్యంబు బలుకజాలనివాని
కడుదేజనించుబాం కనురసంబు
పరనారిదల్లిగా భావించువానికి
వ్యభిచారబీజమే యంకురించు
పరహింసజూడగా భయమొందువానికి
[illegible]
హా[illegible]సన్నుతునపై
కలుగు[illegible]
తే. గీ. [illegible]
భకుల[illegible]
సాధులకు[illegible]
గలుగుబో[illegible]గాలు వెట్టు 11

7

సీ॥ పరులున్నతస్థితి పరికించి హసించి
వెతలబాల్పడజేయు వెతకువారు
కల్పనాకథలెన్నొ గాసంబట్టుచని
కొండెముల్ జెప్పెడి గొప్పవారు
చెప్పినవినిదాని స్థితివిచారింపక
యొప్పునినమ్మెడి గొప్పవారు
పరులపైగొండెముల్ జల్కినందున రాజ
సన్మానమునుగాంచు సాత్వ్యలోకరు
తే. గీ. మంచివారల నెరుగని మాధ్యవరులు
చెడ్డవారలచెలిమిని జేయువారు
తప్పుసాక్ష్యంబుబలికెడి తంటకార్లు
గలరుగదనిప్పుడిని యెంత కాలమహహ. 12

సీ॥ స్థలవిశేషంబున స్త్రీలవిశేషంబు
  పొలుపొందమారికా పురమునందు
ధర్మనాశంబున ధర్మవిశేషంబు
  పరికింపమారికా పట్టణమున
సజ్జననింద్యంబు సజ్జనస్తోత్యంబు
  కనుగొనయీమారి కాపురమున
నటులయకృత్యంబు విటులయపత్యంబు
  తలపోయ శేషాహి తరముగాదు

గీ॥ యిటులదుర్వర్తనంబులి ట్లొటగలుగ
చూడసంతోషమాయెనా శుభగచరిత
సుప్రకాశాయసుగుణాయ సుఫలదాయ
వెలగ(శ్రీ)మారికాపురి చెన్నరాయ. 13

ఉ॥ గానమునేర్చినట్టిసరి గాదగు గ్రామముదీనికంతజో
డైనపురిన్ధరన్ మనము హాయిగ దెల్పెదచిత్తశుద్ధిపూ
మానము లేదువించుకని దానము లేదుయుదారబుద్ధిసు
జ్ఞానముగానరాదుయహహా పురిమాన్యులచిత్తవృత్తులన్. 14

మం॥ ప్రతియింటన్నొకహోర్మనీఫిడెలుసింపోగానపారంబులన్
మతికింపోగతిజూడవచ్చునరియీ మారికాపురంబందునన్
వృతిస్నాత్యాదులునున్నదైయె విటులపైజావిళ్ళువర్ణంబులన్
న్నతిగాజూడడివారకాంతలకు పట్టైవెల్గునెల్లప్పుడున్

మరియువారివిధానంబింకెట్లన్న. 15

ఉ॥ నేరనివారినెల్లనతినేర్పునచేరగదీసిమువ్వొయే
మోరమణీయమైనవలపుల్ గలయట్లునటించివిత్మలన్

సారము నెల్లలాగి వరుసన్ దలకెక్కుదుర్ట గానని
మాటికపోరి వేశ్యలకు మాత్రము నాపది వేలదండముల్. 16

ఇందువలన వారకాంతల కులాచారంబు మానుమని యిక్కవి యభిప్రాయంబు గాదుగాని వీరాచరించు దుర్నడతలనించుక బొందుపరుపనిచ్ఛగలిగె. ఎట్లన.

ఉ॥ ఈగలవారి నెల్లరిని యింపుగ బిల్చి పిడేలు హార్మనిన్
రాగము లెల్ల బాడి మది రంజల జేయుచు డబ్బులాగిపై
రోగము నెల్ల వారలకు రొక్కముగా మఱి విక్రయించు తురీ
బోగము బోటివీటికలు బోవగ రాదిల మిత్ర సంఘమా. 17

ఉ॥ వింతయటంచు నెంచి పృథివిన్ననుదూరెదరింత యేలదీ
రెంతధనంబొసంగినను యెంతస్వతంత్రత నిచ్చియున్న నా

వంతయు ప్రేమయుండదిక వాపులుసున్న మరేల భాగ్యమీ
చింతను లేనిచో పోరక చేదిగ దీయుచు వార కామినీ. 18

సీ॥ తనకంటె సౌందర్యమున సాటిలేరని
విఱ్ఱవీగు మనుండు కుఱ్ఱవొకటి
తనకంత మునకెనయు వనితలేదని యెంచి
పొగరుబోతునునుండు బోటియొకతె
తనకంటె పాండిత్యమున మించలేరని
గర్వించినటియుంచు కాంతయొకతె
తననెకా యధికార్లు తడవవచ్చెదరంచు
జిన్నలవంచించు చిలుకయొకతె

తే. గీ. గలరునిప్పూరికంచుగా గడయొబెట్టి
గలయువెతకినలావణ్యకళయొలేదు

జరుగుకాలంబుసుఖమెకా జగతియందు
ముందురాబోవువారితకు మురయలేదు. 19

ఇంచుకలచ్చియొక్క రీతి యెట్టులనిన.

ఉ॥ ఎంతయుగాంతునీమెనుప్ర తింటనుపాపమదేమిచిత్రమో
సుంతయుగౌరవంబునివ జూడరునీమెకు యేలనంగయా
వంతయుదానమివ్వదలపన్ మనసార్వరుయిట్టులైననీ
కాంతకురోసమించుకయు గల్గదుగాహరియేమిచిత్రమో. 20

చం॥ చెలపెదనింకవిద్దెలకు దేవిసరస్వతియొక్క పాటునా
తెలసిలరీతినెల్ల వినుదివ్వెనుకుక్షినిబెట్టిజూచినన్
పొలుపగసక్క రాల్గనని పోటియుగూడగవిత్వమెల్లయిం
తేల గవిత్వమున్ననతి తేలికయయ్యెను రేలయుచ్చటన్. 21

ఉ॥ ప్రాసయతుల్ విధంబువిష ప్రాసముదోషగణంబు లెన్ని యో
యేసమయంబునందుమరియెప్పటపాని ప్రయోగపర్చిదా
వ్రాసినదేగవిత్వమును వారలమాటలుమారికాపురిన్
కాసుకుగాక పోయెవెల కావినులల్లుదురెగవిత్వము
త్యాసదయానిరక్షుపులయుల్లమునందున జేరియున్ననీ
వేసముజూచిచింతిలెద వేసురుశారదయెల్లకాలమున్. 22

సీ॥ కాళిదాసుడు పెద్దనఘనుడుభట్టు
మున్ను పోతన శ్రీనాథ ముఖ్యులెల్ల
కవిబిరుదుగాంచినారలుగానియిప్పు
డట్టివారలనామంబు లడగిపోయె. 23
పోనిమ్ము.
సీ॥ దరుమభారతభాగవ తంబులెల్ల

జాచిలక్షణగ్రంథంబు జట్టవెట్టి
కవితఁజెప్పంగమాకునుగష్టమౌను
గానిలక్షణసూన్యులౌ కామినులకు
కరతలామలకంబయ్యె గవితయకట. 2

విననుసత్పురుషులే లేరనిగట్టిగానొక్కి వక్కాణించెప్రజాల. ఉండినన

సీ॥ గాఢాంధకారమౌ గగనమండలియందు
చంద్రోదయంబైన చందమునను
కలమర్గములగుంపు గలచోటదేవతా
వృక్షరాజంబొండు వెలయునట్లు
పరికింపవెకిగుంపు దరుచుగల్గినచోట
చిలుకరాజంబొండు జికిలినట్లు

గోసమూహమునందు భాసురంబుగనొక్క
కామధేనువు నెంతో గాంచినట్లు
గీ॥ కలరు ధర్మాత్ములిప్పరి గలయజూడ
నూటికొక్కరు రైననుపాటెరారు
లనము వేంకటశేషాచలంబుమాట
సత్యమనినమ్ము చెన్నకేశవముదంబ. 25

చం॥ సరసుడచెన్నరాయనిను జాలగ బ్రస్తుతిజేతునింకపై
పురముననున్నదుర్జనుల బుద్ధులమాన్పిసదాసుబుద్ధులై
కరమువెలుంగబ్రోచిమదిగష్టమటంచుదలంపకుండనీ
చరణములందియున్నవనుశీఘ్రముమెకావుమునిందుశక్తిచేఁ. 26

గీ॥ ।వాయబూనినమారికా పట్టణంపు

చరితలేఖకుఁడొక్కఁడు జాలదన్యో
భారతముకంటెమిక్కిలి భారమగును
గానవిరమింతునింతట కలువహారణ. 27

ఇట్లు,
శ్రేయోభిలాషి,
యస్. వెంకటశేషయ్య,
తాలూకా బోర్డు హెడ్ క్లర్కు,
మార్కాపురం.

(Printed by S. V. Raghaviah, *Propri-tor*)
Chandramowleswara Press, Kurnool.

10082